క్లుప్తంగా

నేటి నుంచి వీరాంజనేయ స్వామి తిరునాల

కలసపాడు: మండలంలోని మహానందిపల్లెలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని వీరాంజనేయస్వామి తిరునాల నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 10 గంటలకు సీతారాముల కల్యాణం నిర్వహిస్తారని చెప్పారు. 18న బండలాగుడు పోటీలు ఉంటాయని, గెలుపొందిన వృషభాలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ప్రొద్దుటూరు క్రైం: ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని డీపీఎంఓ డాక్టర్ శశిభూషన్‌రెడ్డి సూచించారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లింగారెడ్డి కొట్టాల, శ్రీనివాసపురం ప్రజలకు స్కాలర్స్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు హిమబిందు, సుదేశ, శ్రీతేజ వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో సుమారు 360 మంది చికిత్స చేయించుకున్నారు.

విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడండి

పోరుమామిళ్ల: విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్. రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పోరుమామిళ్లలో 11 కేవీ సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. అనంతరం పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి. కోడూరు మండలాల సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మరమ్మతులు, కొత్త పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

శ్రీరామ నవమికి ఏర్పాట్లు పూర్తి

ప్రొద్దుటూరు కల్చరల్: శ్రీరామ నవమి పురస్కరించుకుని పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆలయాలను రంగులు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మంగళవారం పుణ్యాహవాచనం, అంకురారోపణం చేసి గణపతి, నవగ్రహ హోమాలను నిర్వమించి పూర్ణాహుతి సమర్పించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు మిథునలగ్నంలో అభయవరద సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్త మిద్ద రఘురామిరెడ్డి తెలిపారు. దేవాంగపేటలోని కోదండరామ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం సీతారాములకు విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణ, ఉదయం 9.30 గంటలకు సీతారాముల కల్యాణం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం 4.30 గంటలకు పానకం, వడపప్పు పంపిణీ, 6.30 గంటలకు సీతారామలక్ష్మణ స్వామి విగ్రహాల ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కోనేటి కాలువ వీధిలోని రామాలయం, అమ్మవారిశాల సమీపంలో రామాలయంలో సీతారాముల కల్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఆడ, మగ ఇద్దరూ సమానమే

ప్రొద్దుటూరు క్రైం: ఆడ, మగ.. పుట్టే బిడ్డ ఎవరైనా సమానమే.. అయినా కొందరు స్కానింగ్ ద్వారా తమకు పుట్టే బిడ్డలను తెలుసుకుంటూ భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శాంతికళ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం సబ్‌డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న ప్రసవాల గణాంకాలను పరిశీలిస్తే ఆడపిల్లల శాతం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అబార్షన్ల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, తిరిగి గర్భం ధరించే అవకాశాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. జిల్లా ఆస్పత్రిలో గర్భిణీలకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు తెలిపారు. వైద్య రంగంలో అనుభవం కలిగిన గైనకాలజిస్టులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్లు వెంకటేశ్వర్లు, శోభారాణి, హెచ్‌ఈఓ సుబ్బరాయుడు, సూపర్‌వైజర్లు జయమ్మ, మమత, సీఓలు సుబ్బారెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, నాయకులు


కాలువపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ఎమ్మెల్యే డాక్టర్ సుధ

గోపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాలువపల్లె, గొల్లపల్లె, దళితవాడలలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, మాజీ సర్పంచ్‌లు కుప్పాల శ్రీరాములు, సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయండి

పోరుమామిళ్ల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం కొత్తూరు గ్రామంలో ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని సూచించారు. పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, అప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు రాజశేఖర్, సీఎం బాషా, సర్పంచులు వెంకటసుబ్బయ్య, రవిప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, సచివాలయ కన్వీనర్ అల్లూరి ఓబయ్య అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న గోవిందరెడ్డి ఆయనను పరామర్శించారు.

డాక్టర్ సుధను గెలిపిస్తాం

అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను గెలిపించి గెలిపిస్తామని నియోజక వర్గ సమన్వయకర్త ఎన్. విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొత్రపాటిపల్లె, ముసల్‌రెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహించారు. కోఆప్షన్ మెంబర్ అల్లా, ప్రభంజన్ కుమార్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి పాల్గొన్నారు.

ఆదరించండి

కాశినాయన: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నరసాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురివిరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

బద్వేలు అర్బన్: అన్ని వర్గాల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని వల్లెరవారిపల్లె ఎస్సీకాలనీ, రామాపురం గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు.

జగనన్నను మళ్లీ గెలిపించండి

అట్లూరు: సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సోమేశ్వరపురం, లింగాలకుంట ఎస్సీకాలనీ, బీబీ సాహెబ్‌పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మణ్యం గంగిరెడ్డి, కొమారి గంగిరెడ్డి, మల్లు సుబ్బారెడి,నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథి సీఎం జగన్

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట: అశేష ప్రజాదరణతో ముఖ్యమంత్రి అయిన జగన్ ఇచ్చిన మాట మేరకు అనేక పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేశారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కొనియాడారు. ఖాజీపేట మండలం మిడుతూరు పంచాయితీలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ తెచ్చారని కొనియాడారు. జగన్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఈ ఎన్నికల్లో ఆయనను ఆదరిస్తారని పేర్కొన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, కడప రీజనల్ మాజీ ఆర్టీసీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మిడుతూరు సర్పంచ్ మేరి, మండల ఉపాధ్యక్షుడు ప్రశాంతి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మున్వినర్, పత్తూరు ఎంపీటీసీ రాముడు, ఏటూరు మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

దువ్వూరు: ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లె, యల్లాల కొట్టాల గ్రామాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళకొండారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, మండల జేసీఎస్ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, మాజీ ఎంపీపీలు జెర్రి నడిపి ఓబయ్య యాదవ్, ఇరగంరెడ్డి విజయ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ డైరెక్టర్ నొస్సం పెద్ద దస్తగిరి, నాయకులు భూమిరెడ్డి పెద్ద కొండారెడ్డి, లక్కా వెంకటసుబ్బారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఓబుళరెడ్డి, బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, కోగటం వీరారెడ్డి, బొమ్మిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, తుమ్మల చిన్న, మస్తాన్‌రెడ్డి, వీవీ స్వామి, ముదుమాల శివశంకర్‌రెడ్డి, కోటా రామమునిరెడ్డి, గుర్రాల రామమునిరెడ్డి, సంగన హరినాథరెడ్డి, సంగన లక్ష్మినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

ప్రొద్దుటూరు: ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కౌసర్ భాను తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్‌ఓ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అందరూ తప్పక పాటించాలని కోరారు. కోడ్ ఉల్లంఘిస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, ప్రొద్దుటూరు తహసీల్దార్ విద్యాసాగర్, ప్రొద్దుటూరు, రాజుపాళెం ఎంపీడీఓలు రామాంజనేయరెడ్డి, వెంకటరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌బాబు పాల్గొన్నారు.

రామేశ్వరం ప్రజల రుణాన్ని తీర్చుకోలేను


ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు

ప్రొద్దుటూరు: తనకు రాజకీయ జన్మనిచ్చిన రామేశ్వరం ప్రాంత ప్రజల రుణాన్ని తీర్చుకోలేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న 27వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయన సతీమణి పాతకోట కృష్ణవేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు. కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్‌రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మార్తల కృష్టారెడ్డి, ఎంపీటీసీ మేరి, గుమ్మళ్ల పద్మావతి, ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, లాయర్ సుబ్బయ్య, పాతకోట పునరుద్రారెడ్డి, సెల్ సుబ్బయ్య పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల బార్బర్ షాపులకు ఉచితంగా కరెంటు ఇచ్చిందన్నారు. టీటీడీ పాలకమండలి సభ్యుడు, నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధవటం యానాదయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరులో నాయీబ్రాహ్మణుల కల్యాణ మండపం కోసం రూ.కోటి విలువైన స్థలాన్ని ఎమ్మెల్యే ఉచితంగా ఇచ్చారని తెలిపారు. నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు కిశోర్ కుమార్, మల్లు సంజీవకర్త పాల్గొన్నారు.

ఫ్యాన్‌గుర్తుకు ఓటేయండి

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి తనయుడు మల్లెల మురళీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ విజయానికి కృషి

రాజుపాళెం: ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని వలంటీర్లు ప్రకటించారు. రాజుపాళెంలో మంగళవారం 8 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి విజయమ్మకు అందజేశారు. జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

ఓటు వజ్రాయుధం

కలసపాడు: ఓటు వజ్రాయుధమని, రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని పోరుమామిళ్ల సీఐ చిరంజీవి సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ఎగువతంబళ్లపల్లె, ఎగువ రామాపురం, చెన్నుపల్లె, గోపవరం పల్లె, రాజుపాలెం, కలసపాడు, తెల్లపాడు, దూలంవారిపల్లె, మహానందిపల్లెలో మంగళవారం సీఐ చిరంజీవి, ఎస్ఐ నాగమురళి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కవాతు నిర్వహించామన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం హర్షణీయం

చాపాడు: రెండున్నర దశాబ్దాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం హర్షణీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. నాగరాజు అన్నారు. ఇటీవల ప్రభుత్వం రెగ్యులర్ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తింపు పొందేందుకు ప్రభుత్వాలపై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఇటీవల జిల్లాలో 144 మంది సిబ్బందిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందన్నారు. హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని పోరాటాలు చేశామని, ఇప్పుడు ఫలితం లభించిందన్నారు. అనంతరం డీఎంహెచ్‌ఓను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు రెగ్యులర్ అయిన ఉద్యోగులకు డీఎంహెచ్‌ఓ చేతుల మీదుగా పర్మినెంట్ నియామక పత్రాలు అందజేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మల్లేష్, వైద్యాధికారులు రాజేష్‌కుమార్, కావ్యమాధురి, శ్రీవాణి, ఓబులేసు, ఇళయారాణి, జ్యోత్స్న, శ్రీనివాసులులు పాల్గొన్నారు.

ఐడీపీఎస్‌లో శ్రీరామనవమి వేడుకలు

చాపాడు: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. శ్రీ మహా విష్ణువు దశావతారాలలో ఏడవ అవతారం శ్రీరాముడని, రావణుడిని సంహరించడానికి మానవ అవతారంలో రాముడు ఉద్భవించాడని పాఠశాల చైర్మన్ డా.వి.జయచంద్రారెడ్డి అన్నారు. మంచి కుమారుడిగా, అన్నగా, శిష్యుడిగా, భర్తగా, స్నేహితుడిగా శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శప్రాయుడన్నారు. వివిధ వేషధారణల్లో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

గోపవరం: మండలంలోని టీ.సండ్రపల్లె సచివాయలం పరిధిలోని టీ.సండ్రపల్లె, బుచ్చనపల్లె, పోలిరెడ్డిపేట గ్రామాల్లో పనిచేస్తున్న 12 మంది వలంటీర్లు మంగళవారం తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి సుబ్బారావుకు ఇవ్వగా ఆయన ఎంపీడీఓ రాధాకృష్ణన్‌కు అందజేశారు.

పోరుమామిళ్ల: రంగసముద్రం పంచాయతీలోని 34 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. చంద్రబాబు, పవన్ వలంటీర్ వ్యవస్థను కించపర్చారన్నారు.

చాపాడు: మండల పరిధిలోని నక్కలదిన్నె, పల్లవోలు గ్రామ సచివాలయాల పరిధిలో పని చేసే ఐదుగురు గ్రామ వలంటీర్లు మంగళవారం తమ విధులకు రాజీనామా చేశారు. నక్కలదిన్నె సచివాలయ పరిధిలో ఇద్దరు, పల్లవోలు సచివాలయ పరిధిలో ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేశారు